

దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెల్పిన బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలంయాదవ్



హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దంపతులు




సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దంపతులు




ఇంటింటి ప్రచారం చేస్తున్న డివిజన్ కార్మిక విభాగం అధ్యక్షుడు సూరారపు జలంధర్



ప్రచారం నిర్వహిస్తున్న మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి



కొత్తపేట డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మహేశ్‌రెడ్డి



ఇంటింటికీ ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

**• నామినేషన్ దాఖలు చేసిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి • సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికీ ప్రచారం**

ఎల్బీనగర్/ చంపాపేట/మన్సూరాబాద్/హయత్ నగర్ నవంబర్ 9 : ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ముఖ్య నాయకులతో కలిసి ఎల్బీనగర్ రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకున్న సుధీర్‌రెడ్డి తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి పంకజకు అందజేశారు. నామినేషన్ దాఖలుకు ముందు తన నివాసంలో తల్లి చంద్రకళ వద్ద సతీసమేతంగా సుధీర్‌రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీ షిర్డిసాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి చైతన్యపురి ఫణిగిరి కాలనీలోని శ్రీ కొసగుండ్ల లక్ష్మీ నర్సింహ స్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కర్మన్‌ఘాట్‌లోని శ్రీ కొసగుండ్ల లక్ష్మీ నర్సింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, సతీమణి కమలారెడ్డి పాల్గొన్నారు.

ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఎలాంటి హంగూఆర్భాటం లేకుండా నామినేషన్ దాఖలు చేశారు. ఆలయాల్లో పూజల అనంతరం ముఖ్య బీఆర్ఎస్ నాయకులతో కలిసి రిటర్నింగ్ కార్యాలయానికి తరలి వచ్చారు. ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం కురుమ, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆడాల రమేశ్, నాయకులు గజ్జల మధుసూదన్‌రెడ్డి, వేంరెడ్డి నర్సింహారెడ్డి వెంట రాగా తన నామినేషన్ వేశారు.



నామినేషన్ వేసేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం





దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తరఫున రెండో సెట్ నామినేషన్ దాఖలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి

• ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ చైతన్యపురి డివిజన్ కార్మిక విభాగం అధ్యక్షుడు సూరారపు జలంధర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుధీర్‌రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు అంటూ ప్రచారంలో వారు నినాదాలు చేస్తూ కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గా దేవాయల కమిటీ ధర్మకర్తలు గాయత్రి వెంకటేశ్, కృష్ణ చిన్నారి, ఉద్యమకారుడు దేవులపల్లి వెంకన్న, ఎస్సీ విభాగం అధ్యక్షుడు పులి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

• ఎల్బీనగర్ నియోజకవర్గంలో గురువారం నామినేషన్ల పర్వంలో పలు ప్రధాన పార్టీలతో పాటుగా స్వతంత్ర అభ్యర్థులు పెద్ద ఎత్తున నామినేషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తన నామినేషన్ పత్రాలను ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, ఈశ్వరమ్మ యాదవ్, ఆడాల రమేశ్‌లతో కలిసి వచ్చి దాఖలు చేయగా, సుధీర్‌రెడ్డి తనపున రెండో సెట్ నామినేషన్ పత్రాలను మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, వేంరెడ్డి నర్సింహారెడ్డి దాఖలు చేశారు.

• ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గురువారం తన నామినేషన్ వేయటానికి ముందు తన సతీమణి కమల సుధీర్‌రెడ్డితో కలిసి చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ఆలయ అర్చకులు, ధర్మకర్తలు వారిని వాహిద్య మేళాలతో ఆలయంలోకి ఆహ్వానించారు.

• బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా మన్సూరాబాద్ డివిజన్ చంద్రపురికాలనీలో గురువారం మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT::L.B.NAGAR**
**O.S.No. 454 OF 2019**

**BETWEEN:-**
C. Suryavathi ...Plaintiff
AND
A.Venkat Reddy ...Defendants
To,
**V.Venkateshwar Rao,** S/o. Rajeshwar Rao, Aged about 59 years, Occ: Advocate, R/o. H.No. 3-4-756/A, Flat No.501, Laxminarasimha Apartments, Hyderabad. You are hereby informed that the Plaintiff had instituted the above suit against you i.e., Defendant No.3 and other two persons, seeking for the relief of Perpetual Injunction restraining the respondents/defendants from interfering into the suit schedule property. The summons was also sent to you to the above said address several times in the above suit from the above said Hon'ble Court, but it could not be served on you. Hence, you are hereby informed that the above suit is stood posted to 28.11.2023 for your appearance either personally or through your counsel and as such you are hereby intimated to appear before the above said court at 10.30a.m., on 28.11.2023, without fail. If you don't attend the case on that date, the said suit will be decided in your absence. Hence this Notice.

**By order of the Court**
**Sd/- GAJJALA VENKATA REDDY,** ADVOCATE
Chamber of Lawyers' Collective
Plot No.80/B, H.No.11-13-177/1, Road No.3, Green Hills Colony, R.K.Puram, Kothapet, Hyderabad-35
Email: gajjalavr@gmail.com Mobile: 9989286688

# ఎల్బీనగర్ చౌరస్తాకు హంగులు

**• కోట్లాది రూపాయలతో ఫ్లై ఓవర్ల అభివృద్ధి • అండర్‌పాస్‌ల నిర్మాణం**



నూతనంగా వేసిన ఎల్బీనగర్ రింగ్‌రోడ్డు

ఎల్బీనగర్, నవంబర్ 9 : ఎల్బీనగర్ రింగ్‌రోడ్డు చౌరస్తా ఈ పేరు గత దశాబ్దం క్రితం వింటే ట్రాఫిక్ రద్దీకి, చిక్కులకు కేంద్రం అని చెప్పేయచ్చు. ఇన్నర్ రింగ్‌రోడ్డుతో పాటుగా జాతీయ రహదారిని కలిపే చౌరస్తాగా, విజయవాడ జాతీయ రహదారిపై హైదరాబాద్ నగరానికి ముఖద్వారంగా ఉన్న ఎల్బీనగర్‌లో ట్రాఫిక్ చిక్కులు చూస్తే అంతా గందరగోళంగా ఉండేది. ఉమ్మడి ఏపీలో ఎల్బీనగర్ చౌరస్తా వద్దకు రాగానే ఇన్నర్ రింగ్‌రోడ్డుపై జాతీయ రహదారిపై ఇరువైపులా దాదాపు కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయి ఈ చౌరస్తా దాటాలంటే సుమారుగా అరగంట సమయం పట్టేది. ట్రాఫిక్ సిగ్నల్స్, ట్రాఫిక్ పోలీసుల ఊపిరి సలుపని విధులతో ఈ చౌరస్తా నిత్యం ఇబ్బందుల్లోనే ఉండేది. అదే రీతిలో ఇన్నర్ రింగ్‌రోడ్డు పరిస్థితి కూడా దాదాపుగా ఇంతే పరిస్థితి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రహదారుల నిర్మాణంలో భాగంగా ఎల్బీనగర్ రింగ్‌రోడ్డు చౌరస్తా విశ్వనగర హంగులు సంతరించుకుంది. జాతీయ రహదారిపై ఇరువైపులా ప్రయాణం కోసం రెండు ఫ్లై ఓవర్ల నిర్మాణం, ఇన్నర్ రింగ్‌రోడ్డులో ఇరువైపులా ప్రయాణించేందుకు రెండు అండర్‌పాస్‌లు నిర్మాణం జరగడంతో ప్రస్తుతం ఈ చౌరస్తాలో సెకన్లలో దాటేస్తూ అన్ని వాహనాలు సాఫీగా ప్రయాణం సాగిస్తున్నాయి. ట్రాఫిక్ ఫ్రీ, సిగ్నల్ ఫ్రీ చౌరస్తా మారిన ఎల్బీనగర్ రింగ్‌రోడ్డును చూసిన వారు ప్రస్తుతం ఔరా అనుకుంటున్నారు. పదేళ్ల తర్వాత ఎల్బీనగర్ ప్రాంతానికి వచ్చిన వారు తాము చూసిన ఎల్బీనగర్ చౌరస్తానేనా అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఏమీ వచ్చింది అంటే ఇలా అద్భుతం జరిగింది. ఎల్బీనగర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తాగా, శ్రీకాంతాచారి త్యాగానికి గుర్తుగా శ్రీకాంతాచారి చౌరస్తాగా ప్రస్తుతం విశ్వనగర హంగులతో విరాజిల్లుతోంది.